# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2021 - 22
## సాంఘికశాస్త్రం

తరగతి : 10 ]　　　(గరిష్ఠమార్కులు : 100)　　[ సమయం : 3.15 ని॥లు

| | AS - I | | | | AS - II | | | | AS - III | | | AS - IV | | | AS - V | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| Q.No | 1-4 | 13-16 | 21-23 | 29-30 | 5-6 | 17 | 24-25 | 31 | 7-8 | 18-19 | 26 | 9-11 | 27 | 32 | 12 | 20 | 28 | 33 |
| Marks | | | | | | | | | | | | | | | | | | |
| Total | | | | | | | | | | | | | | | | | | |

విద్యార్థి పేరు : ........................................................................ క్రమ సంఖ్య : ..............

విద్యార్థులకు సూచనలు :

1. సమాధానాలు రాయడానికి 3.00 గంటలు మరియు అదనంగా ప్రశ్నాపత్రం చదవడానికి 15ని॥ కేటాయించడం జరిగింది.
2. అన్ని సమాధానాలు జవాబు పత్రంలో రాయాలి.
3. ప్రశ్నాపత్రంలో నాలుగు విభాగాలు కలవు.
4. సెక్షన్ – 4 లో అంతర్గత ఎంపికకు అవకాశం కలదు.
5. ప్రశ్న 33లోని A & B (భారతదేశ పటము మరియు ప్రపంచ పటము) సమాధానములు విడి విడిగా రాయాలి.

## SECTION - I

గమనిక: 1. అన్ని ప్రశ్నలకు సమాధానం రాయవలసి ఉంటుంది.

2. ప్రతి ప్రశ్నకు 1 మార్కు.　　　　12 x 1 = 12

1. భారతదేశానికి ఏ రేఖాంశాన్ని ప్రామాణిక రేఖాంశంగా పరిగణిస్తారు?
2. GDP ని విస్తరించండి.
3. 'వ్యవస్థీకృత రంగం' అనగా నేమి?
4. క్రింది వానిలో హిమాలయ నది కానిది ఏది?
   (గంగానది, సింధూ నది, కృష్ణానది, బ్రహ్మపుత్రానది)
5. 20వ శతాబ్దాన్ని తీవ్రసంచలనాల యుగం అని పేర్కొన్నదెవరు?
6. రెండవ ప్రపంచ యుద్ధానికి తక్షణ కారణం ఏమిటి?
7. నాజీపార్టీ స్థాపకుడు ఎవరు?
8. గాంధీజీచే 1942 ఆగస్టులో ప్రారంభించబడిన ఉద్యమం పేరేమి?
9. "సారే జహాసే అచ్ఛా హిందూస్తాన్ హమారా" అన్న కవిత రాసిందెవరు?
10. మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత ఏర్పాటు చేసిన అంతర్జాతీయ శాంతి సంస్థ పేరేమిటి?

[ Turn Over

11. ఇవ్వబడిన సమాచారాన్ని బార్ గ్రాఫ్ రూపంలోకి చూపండి.

| రాష్ట్రం పేరు | శిశుమరణాలు వెయ్యికి (2006) |
|---|---|
| హిమాచల్‌ప్రదేశ్ | 36 |
| బీహార్ | 62 |


12. ఇవ్వబడిన రాష్ట్రాలను అవి ఉన్న స్థానం ఆధారంగా ఉత్తరం నుండి దక్షిణానికి అమర్చండి.
(తమిళనాడు, హర్యానా, మధ్యప్రదేశ్, తెలంగాణా)

## SECTION - II

**గమనిక: 1. అన్ని ప్రశ్నలకు సమాధానం రాయవలసి ఉంటుంది.**

**2. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు.** **8 x 2 = 16**

13. భారతదేశంలోని ముఖ్యమైన భౌగోళిక స్వరూపాలు ఏవి ?
14. ప్రపంచ యుద్ధాల వల్ల కలిగే ఏవేని రెండు పరిణామాలు పేర్కొనండి.
15. ఆర్థిక కార్యకలాపాలను ఎన్ని రంగాలుగా విభజించారు ? అవి ఏవి ?
16. "1947లో ముస్లిం మత పాకిస్తాన్ ఏర్పాటు కావడంతో చాలామంది ప్రజల ముందు ఊహించని బాధాకరమైన పరిస్థితి ఎదురయింది." – వ్యాఖ్యానించండి.
17. ప్రస్తుత రోజుల్లో నదీ ఆనకట్టల నీటి నిల్వ సామర్థ్యం తగ్గుతూ ఉన్నది. ఇందుకు గల ఏవేని రెండు కారణాలు రాయండి.
18. భూగోళం వేడెక్కడం నివారించడానికి రెండు నినాదాలు రాయండి.
19. ఇవ్వబడిన గ్రాఫ్‌ను పరిశీలించి మీ విశ్లేషణను రాయండి.




[ Contd... 3rd

20. ఇవ్వబడిన పటాన్ని పరిశీలించి కింది ప్రశ్నలకు సమాధానం రాయండి.



అ) పక్క పటం ఏమి తెలియచేస్తున్నది?

ఆ) పటంలో కనిపిస్తున్న ఏదేని ఒక ద్వీపం పేరు రాయండి.

## SECTION – III

**గమనిక: 1. అన్ని ప్రశ్నలకు సమాధానం రాయవలసి ఉంటుంది.**

**2. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.** **8 x 4 = 32**


21. హిమాలయాల ప్రాముఖ్యతను గురించి రాయండి.
22. భారతదేశంలో నైఋతి ఋతుపవన వ్యవస్థ గురించి రాయండి.
23. తీవ్ర ఆర్థిక మాంద్యం ఫలితాలు ఏవైనా నాలుగు రాయండి.
24. భారత స్వాతంత్రోద్యమంలో సుభాష్ చంద్రబోస్ పాత్రను గురించి రాయండి.
25. నీటి కాలుష్యాన్ని నివారించడానికి ఏవైనా రెండు నినాదాలు రాయండి.
26. యుద్ధాల నివారణ మరియు ప్రపంచశాంతిని నెలకొల్పడానికి ఏవైనా నాలుగు సూచనలు రాయండి.
27. ఇవ్వబడిన సమాచారాన్ని పరిశీలించి కింది ప్రశ్నలకు సమాధానం రాయండి.

| | |
|---|---|
| రష్యాలో సోషలిజంపై చర్చలు | • 1850-1880 |
| రష్యా సోషల్ ప్రజాస్వామిక కార్మికుల పార్టీ ఏర్పాటు | • 1898 |
| రక్తసిక్త ఆదివారం విప్లవం | • 1905 |
| మార్చి 2 - జార్ చక్రవర్తి పరారీ<br>అక్టోబరు 24 - పెట్రోగ్రాడ్‌లో బోల్షివిక్కుల తిరుగుబాటు | • 1917 |
| పౌర యుద్ధం | • 1918-20 |
| కొమిన్‌టర్న్ ఏర్పాటు | • 1919 |
| భూముల ఏకీకరణ ప్రారంభం. | • 1929 |

i) రక్త సిక్త ఆదివార విప్లవం జరిగిన దేశం ఏది?

ii) పౌర యుద్ధం అనగా నేమి?

28. ఇవ్వబడిన పటాన్ని పరిశీలించి కింది ప్రశ్నలకు సమాధానం రాయండి.




i) దక్కన్ పీఠభూమికి ఉత్తర సరిహద్దుగా గల పర్వతాలు ఏవి?

ii) భారతదేశంలోని అతి పురాతన ముడుత పర్వతాలు ఏవి?

## SECTION – IV

**గమనిక: 1. అన్ని ప్రశ్నలకు సమాధానం రాయవలసి ఉంటుంది.**

**2. ప్రతి ప్రశ్నకు 8 మార్కులు.**

**3. ప్రతి ప్రశ్నకు అంతర్గత ఎంపికకు అవకాశం కలదు** **5 x 8 = 40**

29. ఎ) హిమాచల్‌ప్రదేశ్‌లోని పాఠశాల విద్యా విప్లవం గురించి వివరించండి.

**(లేదా)**

బి) భూగోళం వేడెక్కడంలో మానవుని పాత్రను తెలపండి.

30. ఎ) "ప్రపంచంలోని అన్ని దేశాలపై 20వ శతాబ్దపు ప్రథమార్ధం భాగంలో రెండు ప్రపంచ యుద్ధాలు తీవ్ర ప్రభావాన్ని చూపాయి". – ఈ వాక్యంతో నీవు ఏకీభవిస్తావా? వ్యతిరేకిస్తావా?

**(లేదా)**

బి) "కొత్తగా ఏర్పడిన భారతదేశంలోకి వివిధ సంస్థానాలను విలీనం చేసే ప్రక్రియ ఒక సవాలుగా పరిణమించింది." – వ్యాఖ్యానించండి.

[ Contd... 5th


31. ఎ) AGW విషయంలో అభివృద్ధి చెందిన మరియు అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య ఉన్న అభిప్రాయ భేదాలేమిటి?

(లేదా)

బి) నీటి సంరక్షణను మెరుగుపరచటానికి హివ్రేబజారులో వ్యవసాయంలో ఏ పద్ధతులపై నియంత్రణలు విధించారు?

32. ఎ) ఇవ్వబడిన గ్రాఫ్‌ను పరిశీలించి కింది ప్రశ్నలకు సమాధానం రాయండి.

ఆయుధ పోటీ




i) పై గ్రాఫ్ ఏమి తెలియచేస్తున్నది?

ii) 1880లో ప్రధాన శక్తి రాజ్యాల సైనిక  ఖర్చు ఎంత?

iii) 1914లో ప్రధాన శక్తి రాజ్యాల సైనిక ఖర్చు ఎంత?

iv) 1914లో జరిగిన ప్రధాన, సంఘటన ఏది?

(లేదా)

బి) ఇవ్వబడిన సమాచారం ఆధారంగా. కింది ప్రశ్నలకు సమాధానం రాయండి.

| | |
|---|---|
| మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభం, జూలై 28 | • 1914 |
| రష్యా విప్లవం | • 1917 |
| మొదటి ప్రపంచ యుద్ధం ముగింపు | • 1918 |
| వర్సయిల్స్ ఒప్పందం | • 1919 |
| నానాజాతి సమితి ఏర్పాటు | • 1919 |
| జర్మనీలో హిట్లర్ ప్రాభవం | • 1933 |
| రెండవ ప్రపంచ యుద్ధం ఆరంభం | • 1939 |
| రష్యాపై జర్మన్ దండెత్తటం | • 1941 |
| ఐక్యరాజ్యసమితి ఏర్పాటు | • 1945 |
| రెండవప్రపంచయుద్ధం ముగింపు, ఆగస్టు | • 1945 |

i) మొదటి ప్రపంచయుద్ధం తర్వాత జరిగిన సంధి ఏది?

ii) రెండవ ప్రపంచయుద్ధం ఎప్పుడు ప్రారంభమైనది?

iii) ఏ సంవత్సరంలో ఐక్యరాజ్య సమితి ఏర్పడింది?

iv) 1917లో జరిగిన ప్రధాన సంఘటన ఏది?

33. ఎ) మీకు ఇవ్వబడిన భారతదేశం అవుట్‌లైన్ పటంలో ఈ కింది వాటిని గుర్తించండి.

అ) హిమాచల్‌ప్రదేశ్ ఆ) గోదావరి

ఇ) కర్కటరేఖ ఈ) $K_2$ శిఖరం

(లేదా)

ఉ) సిక్కిం ఊ) సింధూనది

ఒ) పాక్‌జలసంధి ఓ) లడఖ్

(లేదా)

బి) ఇవ్వబడిన ప్రపంచ అవుట్‌లైన్ పటంలో ఈ కింది వాటిని గుర్తించండి.

అ) జర్మనీ ఆ) జపాన్

ఇ) అట్లాంటిక్ మహాసముద్రం ఈ) అమెరికా సంయుక్త రాష్ట్రాలు

(లేదా)

ఉ) ఇటలీ ఊ) రష్యా

ఒ) హిందూమహాసముద్రం ఓ) బ్రెజిల్